# నన్నాడింతువు అది నీకేలా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

నన్నాడింతువు అదినీకేలా

నను పాడింతువు నీకది లీలా

ప్రభో ..నన్నాడింతువూ

మురళిని చేసీ పెదవుల నిలిపీ

మోహన రాగం పాడెదవూ

మోడు వారిన బతుకున మళ్ళీ

ముద్దూ మురిపెము నింపెదవూ ప్రభో ...నన్నాడింతువూ

శూన్య పరంపర చిక్కిన బతుకున

సురుచిర భాండము నింపెదవూ

తనివి తీర నీ దయామ్రుతమ్ముకను

అనుభవింపగా చేసెదవూ ప్రభో...నన్నాడింతువూ

సర్వము నీవయి సాధించు వేళా
సందేహము నాకేటికి స్వామీ
అలిసేదాకా ఆడుకొందును
నే సొలిసేదాకా పాడుకొందునూ ప్రభో

నన్నాడింతువు అది నీకేలా
నను పాడింతువు నీ కది లీలా ప్రభో
నన్నాడింతువూ..

Keywords: lalita sangItam, lalita sangIta pATalu, SrImati saraswati bhaTTAr, All India Radio Yuva vANi kAryakrama prasAramulu, lalita sangeetam, light music songs from all India rADio, nannADintuvu, nee leela, prabhO, alisEdAkA, solisEdAkA, SUnya parampara, mODu vArina, mOhana rAgam